క్లుప్తంగా

రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకులు

కేశంపేట: మండల పరిధిలోని బోధునంపల్లి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 25 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అంజిరెడ్డి, అంజయ్య, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు నరేందర్, రాం చంద్రయ్య, హరికుమార్, గ్రామస్తులు శేఖర్, నాగేశ్వర్‌రావు, రాధాకృష్ణ, నరేందర్, శివ కుమార్, మల్లేశ్, బాలకృష్ణ, యాదయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం


విద్యార్థికి అంబేడ్కర్ చిత్రపటం అందిస్తున్న గ్రామస్తులు

కేశంపేట: నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో బేరి శివరాజ్ కుమారుడు శశిరాజ్ ఇటీవల నవోదయ పాఠశాలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు శశిరాజ్‌ను ఆదివారం శాలువాతో సన్మానించి, అంబేడ్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల శ్రీనాథ్, రాజశేఖర్, జంగయ్య, శ్రీను, శంకరయ్య, జగన్, గిరి, యాదయ్య, రాకేశ్, ప్రవీణ్, రాజు, ప్రకాశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత


ఎమ్మెల్యే యాదయ్య, నాయకులను సన్మానిస్తున్న నిర్వాహకులు

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మూడురోజుల నుంచి కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం మల్లన్న బోనాలు, ఒగ్గు కథలు నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల్లో చేవెళ్ల వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిరంజన్‌గౌడ్, అంజయ్యగౌడ్, రవి, బాలరాజ్, శ్రీకాంత్, నీలకంఠం, సుదర్శన్‌రెడ్డి, ఎత్‌మార్‌పల్లి ప్రవీణ్‌రెడ్డి, మల్లేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

షాబాద్: ఆడపిల్లకు జన్మనిచ్చిన మహిళలకు ఆర్థికసాయం అంజేస్తున్నట్లు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఆడబిడ్డకు జన్మనించిన మహిళలకు రూ.5,211ల నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తులు

షాబాద్: ప్రతి ఒక్కరూ దైవ చింతనను పెంపొందించుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్, సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో బుగ్గరామేశ్వరస్వామి రథోత్సవం ఉదయం ఘనంగా నిర్వహించారు. కొమరబండ గ్రామం నుంచి బుగ్గరామేశ్వరస్వామి దేవాలయం వరకు భక్తులు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ కోలాహలంగా పాటలు పాడుకుంటూ రథోత్సవంలో పాల్గొన్నారు. మరో మూడురోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులతో పాటు మండల ప్రజలు భారీగా తరలివచ్చారు.


కొందుర్గు: నివాళులర్పిస్తున్న స్థానికులు


చేవెళ్లలో నివాళులర్పిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, నాయకులు


మొయినాబాద్‌రూరల్: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, నాయకులు

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన చౌరస్తాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిమాయత్‌నగర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, మొయినాబాద్‌లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్లలో ఎంపీ రంజిత్‌రెడ్డి, షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, అంజయ్య యాదవ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్ఫూర్తి ప్రదాత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


షాద్‌నగర్: ఎలికట్టలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


షాబాద్‌లో..


కొత్తూరు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, తదితరులు


చేవెళ్ల: గుండాలలో నివాళులర్పిస్తున్న దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ, తదితరులు


మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో..


షాద్‌నగర్‌లో..


చేవెళ్ల: శంకర్‌పల్లి మండలంలోని మోకిలలో..


మొయినాబాద్‌రూరల్: ఎత్‌మార్‌పల్లిలో..


షాబాద్: హైతాబాద్‌లో..


కేశంపేటలో..

వైభవంగా మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు


బోనాల ఊరేగింపు

మొయినాబాద్: మండల పరిధిలోని సురంగల్‌లో మల్లికార్జునస్వామి, బీరప్పస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జునస్వామి బోనాల ఊరేగింపు, కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డోలు తాళాల చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు చేపట్టారు. మహిళలు బోనాలు తీసుకెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయం ఎదుట ఒగ్గు పూజారులు మల్లికార్జునస్వామి, భ్రమరాంభ కల్యాణం జరిపించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయా పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


మల్లికార్జునస్వామి కల్యాణం జరిపిస్తున్న ఒగ్గు పూజారులు

మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా

షాద్‌నగర్‌రూరల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి నర్సింహ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కక్కునూరి వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు. ప్రధాని మోదీ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లెల ఆనంద్, శ్రావణ్‌కుమార్, మహేశ్, ఉదయ్‌కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో వెంకటేశ్‌గుప్తా, నాయకులు

కార్పొరేషన్ సిబ్బందికి సన్మానం

మీర్‌పేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మీర్‌పేట కార్పొరేషన్ పరిధి శ్రీ సాయికృపానగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖలకు చెందిన సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ఎం.దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ అనిల్‌యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శాలువా కప్పి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకుడు యాదగిరి, జయభారత్‌నగర్, తిరుమలనగర్, సాయి సామ్రాట్‌నగర్, విజయపురికాలనీ, పాష్‌కాలనీ వాసులు పాల్గొన్నారు.


రోగులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ హరి

వైద్య శిబిరానికి స్పందన

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నియో కేర్ ఆసుపత్రి వైద్యులు హరి, విశ్వకర్మలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో నియో కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంప్‌లో 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

షాద్‌నగర్: కేశంపేట మండల పరిధిలోని నాగుర్లగడ్డ తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగుర్లగడ్డ తాండ మాజీ వార్డు సభ్యుడు రాజు, శంకర్, పాండు, తావుర్యా, రవి, హన్మంతు, దేవేందర్, కృష్ణ, సంతోష్, రవి, నవీన్, శ్రీకాంత్, సంతోష్, సాయి, తుల్జా తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించాడు.



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే శంకర్

పుష్కరిణిలో పెద్ద చేప మృతితో దుర్వాసన


నీటిపై తేలియాడుతున్న చేప

చేవెళ్ల: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయం పుష్కరిణిలో ఓ పెద్ద చేప మృతితో పుష్కరిణి చుట్టూ దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పుష్కరిణిలో చేపలు పెద్దపెద్దవిగా మారినట్లు తెలుస్తోంది. రోజుకో చేప చనిపోతుందని, తాగాజా ఆదివారం ఓ పెద్ద చేప చనిపోయి నీటిపై తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు వెళ్లి పరిశీలించారు. ఈ చేప మూడురోజుల క్రితం చనిపోయి నీటిలో తేలి కనిపిస్తోందని స్థానికులు తెలిపారు. అయితే చనిపోయిన చేప నీటిలోనే ఉండడంతో దాని నుంచి దుర్వాసన వస్తుందని పుష్కరిణి సమీపంలో ఉండే ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆలయ అధికారులు స్పందించి చనిపోయిన చేపలను నీటిలో నుంచి తొలగించాలని కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్

చేవెళ్ల: పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని గుర్తించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భీంభరత్, టీపీసీసీ స్టార్ క్యాంపెయిన్ వసంతంల సమక్షంలో మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రావులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ నాయకుడు సూర్యాపేట శ్రీను ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కె. నరేందర్, తదితరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు మండలంలోని హస్తేపూర్, గుండాల, తదితర గ్రామాల నుంచి పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్లకు వచ్చిన ఎంపీ రంజిత్ రెడ్డిని పార్టీలో చేరిన వారు కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నాయకులు వెంకటస్వామి, బల్వంత్‌రెడ్డి, మానిక్యరెడ్డి, ఆగిరెడ్డి, శైలజ, సమత, నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, రాములు, గంగి యాదయ్య, టేకుపల్లి శ్రీనివాస్, వాజిద్, పాండు, కుమార్, ప్రభాకర్, దయాకర్, కృష్ణగౌడ్, వెంకటేశ్‌బాబు, రాంరెడ్డి, తరుణ్, జంగయ్య ఉన్నారు.


చేవెళ్ల: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భీంభరత్, తదితరులు

చేవెళ్లపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని, ఏ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీ కిందేనని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌లు పేర్కొన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్ స్వామినారాయణ గురుకుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మానయ్య, నాయకులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటుతాం

షాబాద్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భీంభరత్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, నాయకులు పామెన నర్సింహులు, చెన్నయ్య, సత్యం, వెంకట్‌రెడ్డి ఉన్నారు.